www.siridaily.com
తెలుగు డిజిటల్ న్యూస్
# సిరి
...People Voice

ఆదివారం, డిసెంబర్ 29, 2024 | సంపుటి-1 సంచిక-18 పేజీలు - 8

The Largest Readers
Local Digital Daily News Paper




ఇంటర్మీడియట్ విద్యాశాఖలో ఆర్‌జేడీ ఇష్టారాజ్యం

# అంతా నా ఇష్టం!

## పదోన్నతుల్లో జోన్-3 ఉద్యోగులకు అన్యాయం



- రాజన్న సిరిసిల్ల జోన్3లో 11 మందికి అన్యాయం
- పదోన్నతులు ఇవ్వకుండా టీజీపీఎస్‌సీకి అలాట్
- అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న ఆర్‌జేడీ
- వీఆర్‌వోల సర్దుబాటులో ససేమిరా..
- నచ్చిన వారికి మాత్రం పదోన్నతి ఉత్తర్వులు
- మెదక్, సిద్దిపేట జిల్లాలో 8 మంది ఉద్యోగులకు నష్టం

వివరాలు 2లో



ఇంటర్మీడియట్ విద్యాశాఖలో ఉన్నతాధికారుల ఇష్టారాజ్యం కొనసాగుతోంది. సక్రమమైన పద్ధతిలో పదోన్నతులు కల్పించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వివక్షకు గురి చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంటర్మీడియట్ విద్యాశాఖలో జూనియర్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న వారికి అర్హత కలిగినప్పటికీ సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పించడంలో తీరని అన్యాయం చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అధికారుల నిర్లక్ష్యం వల్ల రాజన్న సిరిసిల్ల జోన్-3లో పనిచేస్తున్న 11 మంది ఉద్యోగుల్లో ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలో సిద్దిపేటలో 5 మంది, మెదక్‌లో ముగ్గురు ఉద్యోగులకు తీరని అన్యాయం జరుగుతోంది. వరంగల్ జిల్లా కేంద్రంగా పనిచేస్తున్న ఆర్‌జేడీ జయప్రదబాయి పదోన్నతుల విషయంలో ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నారని పలువురు ఉద్యోగులు ఆరోపిస్తున్నారు.

-(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

# ఎస్సీ, ఎస్టీ సమస్యలు పరిష్కరించాలి

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



- కోర్టులో ఉన్న కేసులపై దృష్టి పెట్టండి
- హాస్టల్ వార్డెన్‌ల కొరత రాకుండా చూడాలి
- సంక్షేమ వసతి గృహాలలో నూతన మెనూ పాటించాలి
- సంగారెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాంతి
- జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం

8

ఎస్సీ ఎస్టీల సమస్యలు అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. జిల్లాలోని సంక్షేమ వసతి గృహాల పరిస్థితులు, సీనియర్ సిటిజన్ సమస్యలు వంటి పలు అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా స్టడీ సర్కిల్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు.

-సంగారెడ్డి టౌన్, సిరి న్యూస్

# రోడ్డు ప్రమాదాలు నివారించాలి



- జిల్లా అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలి
- యాక్సిడెంట్లు జరిగే ప్రాంతాలను గుర్తించాలి
- సమస్య పరిష్కారానికి ప్రణాళిక రూపొందించాలి
- ట్రాఫిక్ నియంత్రణ కార్యక్రమాలు చేపట్టాలి
- రహదారి పక్కన అక్రమ నిర్మాణాలను తొలగించాలి
- జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

8

# జిల్లా పోలీసుల పనితీరు భేష్

## కేసుల్లో నాణ్యమైన విచారణ చేపట్టాలి

8

- చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరగకుండా నిఘా ఉంచాలి
- మాదకద్రవ్యాల నిర్మూలించాలి
- ట్రాఫిక్ సమస్యను నియంత్రించాలి
- ఈసారి క్రైమ్ రేట్ పెరిగినప్పటికీ కట్టడికి చేసిన కృషి బాగుంది
- అవెర్నెస్ తోనే నేరాలు తగ్గించవచ్చు
- మల్టీ జోన్-II ఐజి సత్యనారాయణ
- జిల్లా పోలీసు కార్యాలయం తనిఖీ

